

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 24 జూలై 2023 పేజీలు : 04


# కీచకుల పాలనలో మహిళలకు భద్రత కరువు



ర్యాలీగా వెలుతున్న దృశ్యం



మహిళలకు వివరిస్తున్న నాయకులు

**రాయదుర్గం,జూలై 23,ప్రభాతవార్త**

దుర్మార్గులకు పట్టం కట్టినందువల్ల రాష్ట్రంలో మహిళలు అనుక్షణం భయం నీడన బతకాల్సిన దుస్థితి నెలకొందని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు.తెలుగు దేశం పార్టీ ఇటీవల మహిళాభ్యున్నతికి ప్రకటించిన మహాశక్తి పథకాల ప్రచారాన్ని రాయదుర్గం మండలం గ్రామదట్లలో ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు.అక్కడే ప్రజలనుద్దేశించి మాట్లాడారు.అదికారం అండతో పెట్రేగాపోతున్న కామాంధుల చేతిలో చాలామంది మహిళలు మాన,ప్రాణాలను పోగోట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారాలు,దాడుల్లో దేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు.జగన్ నిర్లక్ష్యం,ఉదాసీన వైఖరి వల్ల సగటు మహిళకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ మహిళలు భయం గుప్పేట్లో బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు.తెలుగు దేశం పార్టీతోనే మహిళాభ్యున్నతి సాధ్యమని కాలవ స్పష్టం చేశారు.ఆస్తిలో సమాన హక్కు కల్పించినా,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇంచ్చినా అది టీడీపీ మాత్రమే చేయగలిగిందన్నారు.తాజాగా మినీ మేనిఫెస్టో రూపంలో మహిళా వికాసానికి చంద్రబాబు నాయుడు నాలుగు వరాలను ప్రకటించారన్నారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది స్కూళ్లకెళ్లె విద్యార్థులున్న అందరికి ఏటా రూ.15 వేల వంతున సాయమందుతుందన్నారు.ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉయితంగా ఇస్తామన్నారు.వీటికి తోడు 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 వంతున అందిస్తామన్నారు.స్థానిక ఆర్టీసీ బస్సుల్లో సోదరీమణులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు.ఇలంటి గోప్ప పథకాలను అమలు చేయబోయే చంద్రబాబు నాయుడుకి మహిళందరూ తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్,మన్నూరుస్వామి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు,పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు,కౌన్సిలర్లు బుళ్లారి జ్యోతి,రాష్ట్ర మహిళ కార్యనిర్వహక కార్యదర్శి సంపత్ కుమారి,జిల్లా అదికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం,జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు ముదిగళ్ల జ్యోతి,నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బండి భారతి,రైతు సెల్ కాటా వెంకటేశులు,ఉడేగోళం శివ,బీసీ సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా,వీరేష్, తిమ్మారెడ్డి,మాజీ కౌన్సిలర్లు సుమలత,బీగాల ఉమా,బుదూరు తిప్పేస్వామి, ఇనాయత్, వేణు, వై.వెంకటేశులు, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, యువత పైతోట అంజి,రమేష్,దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం మాది

- అపరిస్కృతంగా ఉన్న సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎనలేనిది - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, జూలై 23 ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద ఆదివారం ఏపి ఎన్‌జిఓ నూతన కాంప్లెక్స్ ప్రారంభించడంతోపాటు నూతన ఎన్జీఓ భవన నిర్మాణానికి భూమి పూజ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కాంప్లెక్స్‌ను ప్రారంభించి నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెకటరామిరెడ్డి మాట్లాడుతూ... నగర అభివృద్ధిలో భాగగా టవర్‌క్లాక్ వద్ద రోడ్డు విస్తరణ సమయంలో ఎన్జీఓ భవనం కొంత మేర తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు ఉద్యోగులు కూడా నగర అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని స్వచ్ఛందంగా భవన నిర్మాణ తొలగింపునకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నగర అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. 40 ఏళ్ల తమ కుటుంబ రాజకీయ జీవితంలో ఉద్యోగులు తమ కుటుంబంలో సభ్యులు



భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

లాగా అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ప్రభుత్వఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కోవిడ్ వంటి పరిస్థితులుఎదురు కావడంతో ఆర్థిక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పిఆర్‌సి విషయంలో కూడా త్వరలోనే ఆశాజనకమైన వార్తను ఉద్యోగులు వింటారని పేర్కొన్నారు. ఉద్యోగుల పరిష్కారానికి ముందుంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి, ఏపి ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటశివారెడ్డి, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, నగర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, నగర కార్యదర్శి శ్రీధర్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కర్నూలు జిల్లా కార్యదర్శి జోహార్‌తోపాటు పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఎన్జీఓ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతి.. మహిళలకు రక్షణ

# తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- టిడిపి మేనిఫెస్టోలో మహిళలకే అగ్రభాగం - మహాశక్తి చైతన్య యాత్రలో మాజీ మంత్రి పరిటాల సునీత





మహాశక్తి చైతన్య యాత్రలోని దృశ్యాలు

**అనంతపురం, జూలై 23 ప్రభాతవార్త బ్యూరో**

మహిళలు ఆర్థికంగా సామాజికరంగా ఎదగాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాశక్తి చైతన్య యాత్ర కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభమైంది. ముందుగా పరిటాల సునీత స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో మహిళ శక్తి చైతన్య రథానికి మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రచారరథాన్ని తేదేపా జెండా ఊపి ప్రారంభించిన అనంతరం పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ముత్తవకుంట్ల గ్రామానికి చేరుకుని యాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మాజీ మ ంత్రి పరిటాల సునీతకు మహిళలకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్తూ మహిళల సమస్యలను తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో మీకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందాయి.. ఈ ప్రస్తుత ప్రభుత్వంలో నీకు ఎలాంటివి అందుతున్నాయి.. అర్హత ఉండి పథకాలు ఏవైనా రాలేదా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో మహిళలకు డ్వాక్రా రుణాలు ఇచ్చిన కట్టెలపై నుంచి దూరంచేసి వంట గ్యాస్ సిలెండర్లు అందజేసినా, అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి పేరుతో తమకు అనుకూలమైన వారికి మాత్రమే ఇస్తున్నారని అందునా ఇంట్లో ఒక్కరికి మాత్రమే పథకం అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మహిళలు, మండల గ్రామ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తుంగభద్రకు జలకళ....

- ఒక లక్ష క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో.... - రైతుల్లో హర్షం... తాగునీటికి, సాగునీటికి ఢోకా లేదు





జలకళతో నిండుకుండలా కనిపిస్తున్న తుంగభద్ర డ్యాం

**బళ్లారి, జూలై23, ప్రభాతవార్త**

నిన్న, మొన్నటివరకు ఖాళీగా కనిపించిన తుంగభద్ర డ్యాం ఎట్టకేలకు జలకళ సంతరించుకుంది. నాలుగైదు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో వరదనీటి ప్రవాహం భారీగా పెరిగింది. ఉదయం 9 గంటల వరకు 54,657 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదయ్యి ఉండగా, సాయంత్రానికి ఏకంగా దీని పరిణామం ఒక లక్ష క్యూసెక్కులకు చేరింది. ఉదయం 9 గంటల సమయంలో డ్యాంలో 21 టీఎంసీలు నీరు ఉండగా, సాయంత్రానికి మరో 9 టీఎంసీలు నీరు జలాశయానికి వచ్చి చేరింది. సోమవారం ఉదయం 9 గంటలకు జలాశయంలో 30 టీఎంసీల మేరకు నీరు చేరే అవకాశం ఉన్నట్లు టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. గంటల వ్యవధిలో తుంగభద్ర జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో నమోదవడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వర్షాభావం కారణంగా జూన్ నెలలో తుంగభద్ర జలాశయానికి మైనస్ ఇన్‌ఫ్లో ఉండేది. జూలై 2వ వారం నుంచి డ్యాంకు వరదనీటి ప్రవాహం మొదలయ్యింది. ఈనెల 17వ తేదీ నుంచి 5 వేల క్యూసెక్కులు, 18న 9 వేల క్యూసెక్కులు, 21న 15 వేల క్యూసెక్కుల చొప్పున వరదనీటి ప్రవాహం పెరిగి ఆదివారంనాడు ఒకేసారి ఒక లక్ష క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతుండడం గమనార్హం. డ్యాం గరిష్ట నీటిమట్టం 1633 అడుగులు కాగా, నేటి నీటిమట్టం (ఆదివారం) 1599.87, ఇన్‌ఫ్లో ఒక లక్ష క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 125 క్యూసెక్కులుగా ఉంది.

# శ్రీ చైతన్య విద్యాధినేత బిఎస్.రావుకి ఘనంగా శ్రద్ధాంజలి





బిఎన్.రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

**అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త**

నగరంలో గుత్తి రోడ్డులోని బల్లకన్వెన్షన్ హాల్‌లో ఆదివారం శ్రీ చైతన్య విద్యాధినేత బిఎస్.రావుకి ఏజిఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ నగర మేయర్ స్వరూప, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, టౌన్ బ్యాంక్ ప్రెసిడెంట్ మురళీ, సిపిఐ నారాయణస్వామి, సిపిఐ శ్రీరాములు, అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కాలేజ్ చైర్మన్ అనంతరాముడు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, ఆర్డిటి అధికారులు, విద్యా సంఘాల నాయకులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్, ఆర్డిటి అధికారులు, విద్యా సంఘాల నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు, ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది దాదాపు 4వేల మంది హాజరై డాక్టర్ బిఎస్.రావుకి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది. ఎందరో అతిరథ మహారథులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రావుకి



పుష్పగుచ్ఛాలు సమర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాదాపు 8వేల మందికి పైగా భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, డీన్లు, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, ఏఓలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, డాన్స్ మాస్టర్ విష్ణు, బృందం పాల్గొన్నారు.

# అలరించిన యక్షగానం సాయిసన్నిధిలో కర్ణాటక జానపద నృత్యాలు





కర్ణాటక భక్తుల నాట్యరూప, కార్యక్రమాల దృశ్యమాలిక

వివరాలు 3లో..

# అది పట్టా భూమి..

- ఇఒ ఆరోపణలు అవాస్తవం - వైసిపి ఎంపిపి పురుషోత్తంరెడ్డి

**హిందూపురం, జూలై 23 ప్రభాతవార్త**

హిందూపురంలోని సత్యనారాణపేటలో 29/7, 30/1 సర్వేనెంబర్లలో రెండున్నర ఎకరాల భూమి దేవాదాయశాఖకు చెందినది కాదని ఆ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ చేసిన ఆరోపణల్లో వాస్తవంలేదని వైసిపి చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి ఖండించారు. దేవుని మాన్యం కబ్జా చేస్తున్నారని తనపై వచ్చిన ఆరోపణలపై స్పందించేందుకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1925లో నానెప్ప తన వీలునామా మేనల్లకు వ్రాసిచ్చి పైన పేర్కొన్న సర్వేనెంబర్లలో క్రయ విక్రయాలు చేసుకోవచ్చుని స్పష్టంగా వ్రాసి ఇచ్చారన్నారు. అదేవిధంగా 1928లో ఆర్ఎస్ఆర్ డైక్లాట్ ఏర్పడ్డాక భూమి యజమానులుగా వీరి పేర్లు నమోదయ్యాయన్నారు. రెవెన్యూ రికార్డుల్లో కూడా వీరి పేర్లు వున్నందున బెంగుళూరులో వున్న తన సమీపబంధువు రామకృష్ణారెడ్డి ఈ పట్టా ల్యాండ్‌ను కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్లు చేసుకున్నాడన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ఆ స్థలంలో వెళ్లేందుకు తాము ప్రయత్నించగా అప్పుడు ఇఒ అడ్డుకున్నాడన్నారు. ఈ నెల 20న ఇదే స్థలంలో జెసిబిలు పెట్టి స్వాధీనం చేసేందుకు ప్రయత్నించిన నజురుల్లా తమకు ఎవరో తెలియదని చెప్పారు. ఇఒ రాజకీయ నాయకుని వలే తనపై ఆరోపణలు చేశారని ఆయన వెనుక ఎవరో రాజకీయ శక్తులు వుండి తన పేరును చెప్పించారని ఆరోపించారు. న్యాయపరంగా ఇఒపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నానన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపిపి పురుషోత్తంరెడ్డి

# కాచిగూడ రైలులో భారీ దొంగతనం

- బాధితుడు హిందూపురం వాసి
- 40 తులాల బంగారం, నగదు మాయం
- కంప్లైంట్ నిరాకరించిన కాచిగూడ రైల్వే పోలీసులు

**హిందూపురం, జూలై 23 ప్రభాతవార్త**

హిందూపురం నుండి శనివారం రాత్రి కాచిగూడకు వెళ్లిన కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలులో దొంగతనం జరిగింది. వివరాలు ఇలా వున్నాయి. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త టిటి గ్రూపు రామకృష్ణ తన భార్యతో కలిసి హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్‌లో పాల్గొనేందుకు రైలులో బయలుదేరారు. ఎ-1కోచ్‌లో వీరు ప్రయాణించగా రాత్రివేళ నిద్ర సమయంలో రెండు సూటుకేసుల లాక్‌లను తెరిచి దొంగలు వాటిలోని 40 తులాల బంగారు ఆభరణాలు, 43 వేల రూపాయల నగదు చోరీ చేశారు. చోరీ అనంతరం సూట్‌కేసులను ఎదావిధిగా అనుమానం రాకుండా వుంచి వెళ్లిపోయారు. హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం రైలు దిగిన తరువాత దొంగతనం జరిగిన విషయం గుర్తించారు. సమీపంలోని సరూరునగర్‌లోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దొంగతనం జరిగిన ప్రదేశం తమ పరిధిలోకి రాదని రైల్వే పోలీసులకు చెప్పాలని సూచించడంతో కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు రైల్వేస్టేషన్‌లోని సిసి కెమెరాలను పరిశీలించగా అక్కడ దొంగతనం జరిగినట్లు ఎలాంటి ఆధారాలు కనబడకపోవడంతో రైలు ప్రయాణించే సమయంలో దొంగతనం జరిగి వుండవచ్చుని చెబుతూ ఫిర్యాదు తీసుకోలేదని బాధితుడు ప్రభాతవార్తకు ఫోన్ చేసి వాపోయాడు.



బాధితుడు రామకృష్ణ

## బూదగవి సూర్యనారాయణస్వామిను దర్శించుకున్న గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జీ

**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్జీ మంజుల**



సూర్యనారాయణస్వామి దర్శనానికి వచ్చిన గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జీ మంజులను సత్కరిస్తున్న ఆలయ కమిటీ పెద్దలు



ప్రత్యేకాలంకరణలో సూర్యనారాయణస్వామి మూలవిరాట్

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాష్ట్రంలోనే రెండవదిగా చెప్పబడే చోళరాజుల కాలంలో నిర్మితమైన ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని ఆదివారం ఉదయం గుంతకల్లు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ మంజుల దర్శించుకున్నారు. ఉదయం న్యాయమూర్తి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు, కమిటీ పెద్దలు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. న్యాయమూర్తి దంపతులు సూర్యనారాయణస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా వారిని ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త, కుమార్తెకు తీవ్ర గాయాలు

**- ద్విచక్రవాహనాన్ని వెనుకనుండి ఢీకొన్న ఆటో**

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పీసీ ప్యాపిలి తండాకు చెందిన భార్యాభర్తలు శ్రీనివాసులు, భారతితోపాటు వారి కుమార్తె శిరీష తీవ్రంగా గాయపడ్డారు. వజ్రకరూరులోని బీసీ హాస్టల్లో ఉండి చదువుకొంటున్న కుమార్తెను పలుకరించి భోజనం పెట్టడానికిగాను ముగ్గురూ హోండా షైన్ ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెనుకవైపు నుండి వేగంగా వస్తున్న ఆటో వారి వాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో ముగ్గురికీ తీవ్ర గాయాలుకాగా 108 అంబులెన్స్‌లో వారిని చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ ఆటోతోపాటు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిసింది. వజ్రకరూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

**-స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి.మారుతిరావు**







రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భార్యాభర్తలు శ్రీనివాసులు, భారతి, వారి కుమార్తె శిరీష దృశ్యాలు

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త**

ఉరవకొండ సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను 24వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి.మారుతీరావు తెలిపారు. ఆదివారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వేలాల్లో పాల్గొనదలచినవారు 3,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని సీఐ వివరించారు.

## ఆర్‌ఎంపిలకు గుర్తింపు ఇవ్వాలి



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**

అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స అందించే ఆర్‌ఎంపిలకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆర్‌ఎంపి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా అధ్యక్షులు మస్తానయ్యలు డిమాండ్ చేశారు. గుత్తిలో ఆదివారం ఆర్‌ఎంపిల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గుత్తి తాలూకా అధ్యక్షునిగా నాగేంద్ర, కార్యదర్శిగా నాగమల్లారెడ్డి, కోశాధికారిగా రవికుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా వలితో పాటు పలువురిని కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం ఉత్సవాలు

**- ఘర్షణలో ఇరువురికి గాయాలు**

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**



భారీఇమాం పెట్టెను ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆదివారం మొహరం పురస్కరించుకుని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా ప్రజాదరణ చెందిన భారీ ఇమాం స్వామివారి పెట్టెను కోట నుండి భారీ జనసందోహం నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా వాల్మీకులకు దళితుల నడుమ పెట్టే ఎత్తే వ్యవహారంలో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో రంగనాథ్ అనే యువకునికి రక్తగాయాలయ్యాయి. ఈ సంఘటనలో ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వేలాదిగా జనం తరలిరావడంతో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డిలు భారీ బందోబస్తు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**

63వ జాతీయ రహదారిపై రజాపురం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. తాడిపత్రి మండలం కావేరిసముద్రం గ్రామానికి చెందిన విష్ణువర్ధన్, పట్టణానికి చెందిన మస్తాన్‌లు మోటర్‌సైకిల్‌పై కసాపురంలోని దేవస్థానానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా వాహనం అదుపు తప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వారిని చికత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విష్ణువర్ధన్ జిల్లా కేంద్రంలో మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**- ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు వెల్లడి**



తిరుమల వెంకటేశ్వరస్వామిను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వై.భువనేశ్వరి

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త :** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆదివారం తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం ఆయన సతీమణి వై.భువనేశ్వరి, తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి తదితరులతో కలిసి వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు మాజీ ఎమ్మెల్యేను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్ని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న తదితరులు ఉన్నారు.

## ఎల్ఐసి నుంచి ఎస్ఎస్‌కె కళాశాల నూతనంగా ఉచిత బస్సు బహుకరణ



యస్‌యస్‌కె కళాశాల నూతన బస్సు ప్రారంభం

**పావగడ, జూలై 23 ప్రభాతవార్త :** పావగడ పట్టణంలోని స్థానిక ఎస్ఎస్‌కె కళాశాలకు ఎల్ఐసి కంపెనీ నుంచి నూతన బస్సును ఆదివారం బహుకరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ పియస్‌జ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని విద్యార్థులు జీవితంలో గురి ముఖ్యమని ఆ గురిని చేరేవరకు కష్టపడాలని సూచించారు. ప్రతి మనిషికి కనీస అవసరాలు ఎంత ముఖ్యమో ఇన్సురెన్స్ కూడా అవసరమన్నారు. ఎస్ఎస్‌కె సంఘం అధ్యక్షులు కెవి శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీశనిమహాత్మ దేవస్థానం ట్రస్టుకు వచ్చే ఆదాయం నుంచి ఈ కళాశాలను నడుపుతున్నామని విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతోనే విద్యను అందిస్తామన్నారు. నూతన కోర్సు కూడా ప్రవేశ పెట్టేందుకు కమిటీలో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఎల్ఐసిలోని సిఎస్ఆర్ నిధుల నుంచి ఈ కళాశాలకు ఇంకా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఐసి పావగడ బ్రాంచ్ మేనేజర్ శశిధర్, ఎస్ఎస్‌కె సంఘం సెక్రెటరీ సుబ్బనరసింహ, ఉపాధ్యక్షులు ఆనందరావ్, ట్రెజరరర్ మోహన్‌కుమార్, సిఏఎం వైఎస్.హనుమంతరాయప్ప, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌బాబు, పియు కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, ఎస్ఎస్‌కె సంఘం డైరెక్టర్లు వెంకటరమణ,విజయ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలానికి ఒకే ఒక్క ఇంజినీరింగ్ అసిస్టెంట్.. ఇద్దరు డిజిటల్ అసిస్టెంట్లేనా..

**అగళి, జూలై 23 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి పంచాయితీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసింది. అందులో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, మహిళా పోలీస్, పంచాయితీ కార్యదర్శి విఆర్ఓ, హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇలా దాదాపు ఒక్కో సచివాలయానికి 11 రకాల పోస్టులను మంజూరు చేసింది. మండలంలో 11 సచివాలయాలకు గాను దాదాపు వందకుపైగా పోస్టులు ఉండాలి, 50 నుంచి 60 సచివాలయ పోస్టులు నేటికీ ఖాళీగా ఉన్నాయి. పదులసంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉండటంతో పనులు జరగడం కష్టతరంగా మారింది. అల్లికెర సచివాలయంలో ఇద్దరే విధులు నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా కోడిపల్లి, ఇతర చోట్ల కూడా ఒకరిద్దరితో సచివాలయంను నెట్టుకురావాల్సిన పరిస్థితి. రెవెన్యూ పరంగా భూముల సర్వేలు, సబ్ డివిజన్లు, స్కెచ్చులు, 1బిలు మ్యూటేషన్, పాస్‌పుస్తకాలు ఇలా రకరకాలైన పనులు ఒక రెవెన్యూ శాఖలోనే ఉంటాయి. పంచాయితీ కార్యాలయంలో ఇంటి పన్ను, బర్త్ సర్టిఫికెట్ లాంటి వాటితోపాటు రోడ్లు, నీళ్లు, వీధి దీపాలు లాంటి పనులు ఎన్నో ఉంటాయి. ఇక ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అంటే మండలంలో జరుగుతున్న సచివాలయ నిర్మాణాలు, వెల్‌నెస్ సెంటర్, ఆర్‌బికెలు, వాటి నిర్మాణాలతోపాటు సిమెంట్ రోడ్డు నిర్మాణాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో ఉన్న ఐదు మంది పిఆర్ ఇంజినీర్లతోపాటు ఒక డిఇ సిమెంట్ అవకతవకల విషయంలో సస్పెన్షనై ఆరు నెలలు గడిచింది. పిఆర్ ఇంజినీర్ మండలంలోని పనులన్నింటినీ సర్వేక్షించేవారు కానీ 11 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఒక పిఆర్ ఇంజినీర్ ఉండాల్సిన స్థానంలో ఒకే ఒక్క ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తో పనులు ఎలా నెట్టుకురావాలో అర్థం కాని పరిస్థితి. దీనికితోడు నాడునేడు భవన నిర్మాణాలను కూడా పరిశీలించాలి. దాదాపు 11 కోట్ల విలువైన పనులను నాడు నేడు కింద పర్యవేక్షించాలి, ఇసుక అనుమతి మొదలు కుని సిమెంట్ డ్రా చేసుకోవడం, పనుల నాణ్యత పరిశీలన, ఎంబుక్కులు చేయడం లాంటివి ఎన్నో పనులు ఉంటాయి. ఖాళీ ఉన్న వాటిని భర్తీ చేయకపోవడంతోపాటు ఉన్న ఇంజినీర్లు సస్పెన్షన్ కావడం, ఒక్క ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తోనే నెట్టుకురావడంతో పనిభారం అధజకమైంది. ఇలా హార్టికల్చర్, అగ్రికల్చర్, వెల్ఫేర్ డిజిటల్ ఇలా పదుల సంఖ్యలో ఖాళీగా ఉండటంతో సచివాలయాల్లో పనులు చేసేవారు లేక పోస్టులు ఖాళీగా ఏర్పడటంతో సామాన్యుల పరిస్థితి కష్టతరంగా మారింది. సంబంధిత ఉన్నతాధికారులుచొరవ తీసుకుని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మండలప్రజలు కోరుతున్నారు.

## గుండుమల తిప్పేస్వామిని విమర్శించే అర్హత ఈరన్నకు లేదు

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

**గుడిబండ, జులై 23 ప్రభాతవార్త :** గుండుమల తిప్పేస్వామిని విమర్శించే అర్హత మాజీ ఎంఎల్ఎ ఈరన్నకు లేదని శ్రీ సత్య సాయిజిల్లాఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరన్న ఉన్నట్టుండి ప్రెస్‌మీట్ పెడుతున్నారు అని తెలియజేస్తూనే వైసీపీ ఎమ్మెల్యే అవినీతిని ఎండగడతారని అనుకున్నామని కానీ ఆయన అందుకు విరుద్ధంగా మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి మీద అని తెలిసిన తర్వాత ఈరన్ననుచూసి నవ్వొచ్చిందని ఎద్దేవాచేశారు. స్థానికంగా నియోజక వర్గంలో రోడ్లు సరిగా లేవు, తేదేపా నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులుబనాయించారు. అంగన్‌వాడీపోస్టులు విషయంలో అక్రమాలు జరిగాయి, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతున్నారు. నీకు రాజకీయ బిక్ష పెట్టినటువంటి చంద్రబాబునాయుడు మీద అధికార పార్టీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి విమర్శిస్తే అతనిని నీలదీస్తావ్ ఏమో అనుకున్నాను, ఇలాంటి సమస్యలను వదిలేసి సొంత పార్టీ నాయకుల మీద లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ తెలుగుదేశం పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసంఅని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ భీమరాజు, మండల టిఎన్టఇయుసి అధ్యక్షుడు బూదిపల్లి జయరామప్ప, సీనియర్ నాయకులుగంగాధర్, రామాంజి, బాదిపల్లప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, చిత్రశేఖర్, శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జ్ జనార్ధన్, యువనాయకులు రామచంద్ర, వెంకటరమణ, శివన్న పాల్గొన్నారు.

## పార్టీలో గుర్తింపు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్సీపై అసత్య ఆరోపణలు.. తెలుగు తమ్ముళ్లు..

**- దళితులను అణగదొక్కింది మాజీ ఎమ్మెల్యే ఈరన్ననే..!**

**- మాజీ ఎమ్మెల్సీపై అసత్య ఆరోపణలు మానుకోండి అంటూ మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు హెచ్చరిక, తెలుగు తమ్ముళ్లు..**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

**మడకశిరటౌన్, జులై 23 ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిపై మాజీ ఎమ్మెల్యే ఈరన్న అసత్య ఆరో పణలు చేయడం పట్ల మాజీ ఎమ్మెల్సీ అనుచర వర్గం నేతలు ఈరన్నపై ధ్వజమెత్తారు. మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీకి చేరిన తర్వాతనే ఇక్కడ తేదేపా పార్టీ బలపడడంగాని విజయం సాధించడం కానీ జరిగిందని అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం తగదని తేదేపా నేతలు మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, సర్పంచు నాగరాజులు విమర్శించారు. ఆదివారం బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడు తూ.. నియోజకవర్గంలో దళితులను ఎదగనీయకుండా అణగదొక్కింది మాజీ ఎమ్మెల్యే ఈరన్నేనని సుబ్బరాయుడు ఆరోపించాడు. అంతేకాక దళిత తేజం కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ పిలుపునిస్తే దాన్ని కూడా నిర్వహించలేదని పార్టీ కార్యకర్తలని క ఆనీ ఏనాడు పట్టించుకోని నీవు పార్టీ గురి ంచి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

నియోజకవర్గంలో నీ పట్ల ఏ ఒక్కరు కూడా విశ్వసించకపోవడం వల్ల కొత్త తరం వైపు పార్టీ అధిష్టానం కానీ ప్రజలు కానీ కోరుకుంటున్న నేపథ్యంలోనే అధిష్టానం చర్యలు తీసుకుం టుందని నీకు మూడో సార్లు టికెట్ ఇచ్చినందుకు కనీసం పార్టీని అభివృద్ధి చేయలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. నీవు తప్పుడు అఫిడవిట్ వేయడం వల్ల నీ పదవి పోయిందే తప్ప పార్టీ నేతలు అందరూ నీ విజయా నికి ఎంతో కష్టపడిన విషయాన్ని విస్మరిస్తున్న అన్నారు. సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ మాట్లాడుతూ.. అనాడు ఏకగ్రీవంగా నీకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేతో కుమ్మక్కై పార్టీకి తీరని నష్టం చేస్తున్నది నీవేనని ఘాటుగా విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పైన నీ అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. నీవు ఎమ్మెల్యే తిప్పేస్వామితో ఎక్కడెక్కడ కలిసి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నది పత్రిక ముఖంగా తెలియజేయాలంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు.

పట్టణ అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పక్కన ఉండే వారిని నోరు అదుపులోకిపెట్టుకోమని ముందు చెప్పే ఈరన్న నీ పక్కన ఉన్న వారు పార్టీకి ద్రోహం చేసిన వారు టిడిపి వారిని ఓడించి వైసీపీతో కుమ్మక్కైన వారు ఉన్నారని తెలిపారు. సర్పంచు నాగరాజు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే ఈరన్న దగ్గర పార్టీ వెన్నుపోటు దారులని నీ దగ్గర పెట్టుకుని మా ఎమ్మెల్సీని విమర్శించడం నీకు తగదు గతంలో పార్టీని అభివృద్ధి చేయాలన్న వారు మరి నీతో ఉన్న మాజీ ఎంపిపిను వైసీపీ లోకి పంపించడం కాదా కార్యకర్తల మనోభావాలను గ్రహించకుండా పార్టీని పురోగతిని సాధిస్తానని పేర్కొనడం నిస్సిగ్గుగా ఉందన్నారు. వైస్ ఎంపిపి గోపాల్ మాట్లాడుతూ.. తేదేపా కార్యకర్తలు కష్టాల్లో ఉంటే పట్టించుకున్న పాపన్నపోలేదని టికెట్‌ఇస్తే పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో విఫలమైన నీవు ఎమ్మెల్సీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తెలుగు యువత నాయకుడు నరేష్ కన్నా మాట్లాడుతూ.. అనంతపురంలో ఓ బంగ్లాలో వైకాపా నేతలు నిలకత్తిన విషయాన్ని మర్చి పోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు. మీకు కేవలం వైసిపి ముసుగులో తేదేపా పార్టీని విమర్శించే నైతిక హక్కు మీకు లేదని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ నాగరాజు, తెలుగు యువత నాయకుడు రంగేగౌడ్‌లు ఈరన్నపై కూడా ఘాటుగా విమర్శించారు.

## జూద స్థావరంపై పోలీసులు మెరుపు దాడి

**- లక్ష,అరవై వేలు నగదు,9 ద్వీచక్ర వహానాలు స్వాధీనం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం,జూలై 23,ప్రభాతవార్త:**

సత్యసాయి జిల్లా ఎస్పి మరియు పెనుకొండ డిఎస్పి ఆదేశాల మేరకు మండకశిర సిఐ సురేష్ బాబు పర్యావేక్షణలో అమరాపురం ఎస్ఐ వెంకటస్వామి తమ సిబ్బందితో జూద స్థావరంపై మెరుపు దాడి చేసి లక్ష అరవై వేల నూట యబై రూపాయల నగదుతో పాటు 9 ద్వీచక్ర వహానాలు.13 సెల్ ఫోన్లను స్వాధినం చేసుకోన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ నందు మడకశిర సిఐ సురేష్ బాబు,అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగ్రహారం గ్రామ శివారులలో జూదం అడుతున్నట్లు రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు దాడి చేయగా కంపచెట్ల వద్ద జూదం అడుతున్న వ్యక్తులు ఆంధ్ర మరియు కర్ణాటక రాష్ట్రలకు చెందిన 16 మంది వ్యక్తులు అదుపులోకి తీసుకోని విరిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మండలంలో ఎక్కడున గాని ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న ఎస్ఐతో పాటు ఎఎస్ఐ రామాంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ మధుసూదన్,పోలీసులు రమేష్,శ్రీరంగప్ప,గంగాధర్‌లను సిఐ అభినందించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం,జూలై 23,ప్రభాతవార్త**

మండ లంలో జరిగిన పలు శుభకార్యలలో మడకశిర టీడీపీ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి దేవగా నిపల్లి గ్రామంలో ఉదుగూరు గ్రామానికి చెందిన యంజారప్ప కుమార్తె నామకరణ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా పలుకూరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కృష్ణమూర్తి ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆకుటుంబాన్ని సందర్శించి పార్టీ ఎళ్ల వేలల అండగా ఉంటుందని అధైర్య పడవద్దని వారికి బరోసా కల్పించారు. ఈ కార్యక్రమం నందు టీడీపీ పార్టీ నాయకులు మాజి ఎంపీపీ కృష్ణమూర్తి,మండల కన్వీనర్‌గణేష్,మండల ప్రదానకార్యధర్శి జయరామప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,బీసీ సాదికారత సభ్యుడు మంజునాథ్,తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నప్ప,స్థానికి నాకులు మాజి డిలర్ శ్రీనివాస్,మాజి ఎంపీటిసి శివకుమార్,మంజునాథ యాదవ్ , చంద్రప్ప,రాజశేఖర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని కలసిన ధర్మవరం బిజేపి నేతలు



కిరణ్ కుమార్‌రెడ్డిని కలసిన దృశ్యం

**ధర్మవరం,జూలై 23,ప్రభాతవార్త:**

మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సత్య సాయి జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేశు,జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ తాడిమర్రి గోపాల్‌రెడ్డిలు ఆదివారం ప్రొద్దుటూరులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో జిల్లా పార్టీ పరిస్థితులపై చర్చించారు. జిల్లా పర్యటనకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ చట్టా నారాయణస్వామి,ధర్మవరం సోషియల్ మీడియా కన్వీనర్ జిల్లా కార్తిక్,రమేష్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన శాసన మండలి సభ్యులు



ఎమ్మెల్సీకి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



నాడు నేడు పనులు పరిశీలిస్తున్న దృశ్యం

**గోరంట్ల,జూలై 23,ప్రభాతవార్త:**

మండలంలోని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి ఆదివారం గోరంట్లలో పర్యటించారు. మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లిలో ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సంబర్భంగా జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి ఆధర్వంలో మండల ఉపాధ్యాయులు కలసి పలు అంశాలపై చర్చించారు. డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఆదేవిధంగా పాఠశాలలో నాడు నేడు ఉపాధ్యాయుల సమస్యలపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విద్యాసాగర్,మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి,నాగే నాయక్,రంగారెడ్డి,మురళి, నాగేంద్ర,మోహన్‌రెడ్డి,వెంకటరాయుడు, శివారెడ్డి,రమేష్,నరసింహారెడ్డి,నాగరాజు,రవీంద్ర,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చంగల మహేష్‌కు ఘన సన్మానం

**- చేనేతల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడి**



ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చంగల మహేష్‌ను సన్మానించిన దృశ్యం

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త**

ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చంగల మహేష్‌ను దేవాంగ సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. పట్టణంలోని స్థానిక రామలింగ చౌడేశ్వరిదేవి దేవాంగ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంఘం పెద్దలు ఆయనకు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంగల మహేష్ మాట్లాడుతూ అందరి సహకారంలో చేనేతల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు మిడతల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు మిడతల విశ్వనాథ్, కార్యదర్శి రెడ్డి ఆంజినేయులు, సహాయ కార్యదర్శి ముక్కర బాలచంద్ర, కోశాధికారి నిమ్మల వెంకటరమణ, పెద్దలు యం.సి.నాగభూషణ, మిడతల రాము, బాలచంద్ర, చంగల అమరేష్, ఉద్యోగ సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, కార్యదర్శి గుగ్గిళ్ళ బాబు, సాదు శ్రీనివాసులు, జ్యోతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంగల భోజరాజు, సంఘం సభ్యులు గిద్దలూరి సూర్యనారాయణ, ఉట్టి మహేష్, ఉట్టి వెంకటేశులు, ఉట్టి ఎర్రిస్వామి, కొత్త మురళి, పోసా రామాంజినేయులు, కటికల వెంకటేష్, కటికం మల్లేష్, మేనేజర్ అంపాపతిన చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించడం మన బాధ్యత

- పత్రీజీ ధ్యాన వనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ
- హాజరైన కళ్యాణిస్వామి, చిన్మయ ఆత్మ చిదానందస్వామి, అడిషనల్ ఎస్పీ హనుమంతు



మొక్కలు నాటుతున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



ఆదోని చౌకీ మఠం కళ్యాణి స్వామిజీ, చిన్మయ ట్రస్టు గురూజీ చిన్మయ ఆత్మ చిదానందస్వామిలను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం మనందరి బాధ్యతని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, చిన్మయ ట్రస్టు చిన్మయ ఆత్మచిదానందస్వామి, అడిషనల్ ఎస్పీ హనుమంతు అన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మహాపరినిర్వాణ వేడుకలో భాగంగా మండల పరిధిలోని నింబగల్లు గ్రామం లో ఆదివారం యోగి వేమన పిరమిడ్ ధ్యాన కేంద్రం, అనంత ప్రకృతి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో గ్రామంలోని వీరశైవ సంఘం కేటాయించిన 4 ఎకరాల సువిశాల పత్రీజీ ధ్యాన వనంలో మొక్కలు నాటే కార్యక్రమం నింబగల్లు యోగి వేమన పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు హరిబాబు, శివకుమార్, వెంకటేశులు ఆధ్వర్యంలో జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం మొక్కలు నాటడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించే ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక ధ్యాన కేంద్రం నుండి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతీజీ ధ్యాన వనం చేరుకొని అక్కడ మామిడి, చింత, వేప, దానిమ్మ, నిమ్మ తదితర రకాల మొక్కలునాటిన అనంతరం స్థానిక పాఠశాలవద్ద సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనం నాటిన మొక్కలు పెద్దవై వృక్షాలుగా మారితే వాటివల్ల సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగాపండి దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరత్రా కారణాలతో అడవులు ధ్వంసం కాకుండా జాగ్రత్త పడటం మంచిదన్నారు. చెట్లు లేకపోతే వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోయి అనేక రకాల వ్యాధులు పెరుగుతాయన్నారు. వన్యప్రాణులు అందరించిపోయి ప్రకృతి సమతుల్యత లోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన కేంద్రం సీనియర్ మాస్టర్లు గుంతకల్లుకు చెందిన విజయ్‌కుమార్, మురళీధర్, బళ్లారికు చెందిన హనుమంతరావు, తాడిపత్రికు చెందిన రఘునాధరెడ్డి, ఆధ్యాతిక వేత్తలు జొన్న లక్ష్మినారాయణ, సుధ దంపతులు, స్థానిక ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు, ధ్యాన కేంద్రం సభ్యులు వెంకటస్వామి, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు ఓబులేష్, రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాలను అడ్డుకున్న పోలీసులు

**కొత్తచెరువు, జులై 23, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొత్తచెరువులోని నిరసనలకు సిద్ధమైన వైఎస్ఆర్‌సిపి, టిడిపినాయకులను పోలీసులు కట్టడిచేసి అడ్డుకున్నారు. ఇటీవల ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆస్తుల వేలం విషయంలో పల్లె రఘునాథ్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు నిరసనలు సిద్ధమౌతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాలతో సిఐ రాగిరి రామయ్య, ఎస్ఐ కె.ఎం.లింగన్న ఆధ్వర్యంలో అప్రమత్తమైన పోలీసులు ఆయా నాయకులను సిఆర్‌పిఎఫ్ బలగాల సహాయంతో వారి ఇంటి వద్దనే హౌస్ అరెస్ట్ చేశారు. వైసిపి నాయకులు హజరత్ మస్తాన్‌వలి దర్గా వద్ద నుండి ధర్నాకు రావడానికి బయలుదేరుతుండగా పోలీసులు అక్కడ వారిని అడ్డుకున్నారు. అదే విధంగా టిడిపి నాయకులను వారి వారి ఇళ్ళ వద్దనే హౌస్ అరెస్ట్ చేసి పోలీసు బలగాలను మోహరించారు. ముఖ్యంగా నాలుగు రోడ్ల కూడలి, ప్రధాన రహదారులలో పోలీసులతో గస్తీ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకున్నారు.

## ఎంఎల్‌సికి సన్మానం



రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**హిందూపురం టౌన్, జూలై 23 ప్రభాతవార్త**
పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు రామచంద్రారెడ్డిని ఆదివారం పట్టణంలోని బాలఏసు కళాశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన అనంతరం ఆయన ఆదివారం హిందూపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రైవేటు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం వైకాపా ప్రభుత్వం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నాగరాజు, ఉపాధ్యాయులు సుధాకర్, గోపినాథ్‌రావు, గోపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు



పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జూలై 23 ప్రభాతవార్త**
ఏపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావును ఏపిజిఎస్‌డబ్ల్యుఎస్ దివ్యాంజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లోని వికలాంగ ఉద్యోగులకు ప్రధాన సమస్యలైన బిఎల్ఒ డ్యూటీ, ఆధార్ సెంటర్లు ఇన్‌చార్జ్ డ్యూటీల నుండి తొలగించి వంద శాతం డిజబులిటీ కలిగినటువంటి ఉద్యోగులకు సిట్టింగ్ పోస్టింగ్స్, పిహెచ్‌అలవెన్స్ 2 వేల నుండి 3 వేల పెంపు, ప్రమోషన్, ఛానల్, జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయడం వీటితో పాటు ప్రభుత్వం తరుపు నుండి వికలాంగులకు రావాల్సినటువంటి ఆర్థికపరమైన, ఉద్యోగపరమైన ప్రత్యేక సెలవులు కూడా మంజూరు చేసే విధంగా చూడాలని అదేవిధంగా వికలాంగుల చట్టం 2016 పూర్తిగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఏపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు హామి ఇవ్వడం జరిగింది.

## గ్రామ రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఆన్‌లైన్ సర్వీసులు

**విడపనకల్లు, జూలై 23 ప్రభాతవార్త**
రెవెన్యూ సంబంధిత ఎలాంటి దరఖాస్తు అయినా మాకు తెలియకుండా ఆన్‌లైన్ దరఖాస్తులు అప్‌లోడ్ చేయకూడదని మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు మండలంలోని గ్రామ సచివాలయాలకు, మీసేవా కేంద్రాలకు వింత రూలు అమలు చేశారు. రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు తీసుకుని గ్రామ సచివాలయాలు, మీసేవా కేంద్రాల వద్దకు వెళ్లిన దరఖాస్తుదారులకు ఆయా సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, మీసేవా కేంద్రాల నిర్వాహకులు ముందుగానే చెబుతున్నారు మీ దరఖాస్తుపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి సంతకం చేస్తేనే దరఖాస్తులు ఆన్‌లైన్ చేస్తామని సమాధానం ఇస్తున్నారు. ఇదెక్కడి విడ్డూరమని సచివాలయానికి వెళ్లిన అక్కడ ఇదే సమాధానం ఇచ్చారు. ఇదేమిటని ప్రశ్నించగా మీ గ్రామ రెవెన్యూ అధికారి రెవెన్యూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను మా దృష్టికి తీసుకరాకుండా ఆన్‌లైన్ చేయవద్దని చెప్పారన్నారు. ప్రజలు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులను వ్యక్తితంగా కలిసి దరఖాస్తుదారులు అడుగగా మాకు సవాలక్ష పనులు వుంటాయి మధ్యలో మీరు పెట్టిన దరఖాస్తులను ఎవరు చూసుకుంటారని సమాధానాలు ఇస్తున్నారన్నారు. అందుకనే ముందుగా మమ్మల్ని కలిసిన తరువాత మీ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులు సమాధానం ఇస్తున్నట్లు తెలుపుతున్నారు. దీంతో పలు రకాల రెవెన్యూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుదారులు చేసేదిలేక వెనుతిరిగి పోతున్నారు. అయితే నిబంధనల ప్రకారం ముందుగా దరఖాస్తుదారులు తమ సమస్యపై దరఖాస్తు ఫారం తీసుకుని అందులో పొందుపరిచిన సంబంధిత పత్రాలను దరఖాస్తుకు జత పరిచి సచివాలయం లేదా మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేయాల్సి వుంటుంది. ఆ దరఖాస్తు ఫారంను, రశీదును తీసుకుని రెవెన్యూ కార్యాలయంలో సమర్పించిన తరువాత అధికారులు వాటిని పరిశీలించి అన్ని పత్రాలు సరైనవి అయితే అప్రూవ్ చేస్తారు. ఏవైనా పత్రాలు సరైనవి కానిచో ఆ దరఖాస్తు రిజెక్ట్ చేయాల్సి వుంటుంది. అయితే మండలంలో ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారులు ఇచ్చిన విచిత్రరూలును ప్రస్తుతం నూతన తహశీల్దార్ వచ్చినప్పటికి పాత రూలునే అమలు పరుస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నూతన తహశీల్దార్ ఈ రూలును మార్చి గతంలో వివిధ సమస్యలపై వచ్చిన అర్జీదారులకు సత్వర న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## ఓటరు సవరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**గుత్తి, జూలై 23 ప్రభాతవార్త**
రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ బూతుల వారిగా ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ, పరిశీలన అంశంపట్ల తేదేపా కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ రామాంజినేయులు సూచించారు. స్థానిక ఆర్‌అండ్‌బిలో ఆదివారం పార్టీ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సానుభూతి ఓట్లను తొలగించి దొంగ ఓట్లు నమోదు చేసేందుకు వైకాపా కుట్ర పన్నుతోందని వారు విమర్శించారు. ఈ వ్యవహారం పట్ల బూత్‌లెవల్ ఏజెంట్లు బిఎల్ఒలతో సహా వెంట వెళ్లి పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు రవిశంకర్‌గౌడ్, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, మాజీ ఎంపిపి వీరేష్, మండల కన్వీనర్ బద్రివలి, దిల్‌కాశీనా, శ్రీనివాసయాదవ్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పాల్గొన్నారు.



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

## చైర్‌పర్సన్ విందు రాజకీయం



చైర్‌పర్సన్ నివాసంలో విందుకు హాజరైన కౌన్సిలర్లు

**హిందూపురం, జూలై 23 ప్రభాతవార్త**
స్థానిక వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ దీపికావేణుతో ఇంత వరకు దూరంగా వ్యవహరిస్తున్న ఎంఎల్‌సి ఇక్బాల్, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి వర్గీయులుగా వున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ ఆదివారం మధ్యాహ్నం తమ నివాసంలో ఆ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లకు విందు ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల క్రితం ఎంఎల్‌సి ఇక్బాల్ ఆడియో సందేశం ద్వారా హిందూపురానికి సెలవు అని చెప్పడం, పార్టీ పటిష్టతకు పనిచేయాలని చెప్పిన విషయం విదితమే. ఈ క్రమంలో కొన్ని రోజుల్లో పార్టీ ఇన్‌చార్జ్‌తో కలిసి పనిచేసేందుకు వెళ్లక తప్పని పరిస్థితి వున్నందున తమ గౌరవాన్ని వారు గుర్తించి తమ వార్డుల్లో అభివృద్ధి పనులు కూడా కేటాయించడంలో అడ్డంకులు పెట్టరాదని తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఎంఎల్‌సి ఇక్బాల్ కొన్ని రోజుల్లో ఇక్కడికి వస్తారని అంతవరకు వేచి వుండాలని కొందరు అన్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో 11 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు.

## 6 అడుగుల నూతన శివలింగానికి ప్రత్యేకపూజలు



శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

**హిందూపురం, జూలై 23 ప్రభాతవార్త**
పట్టణంలోని టీచర్స్ కాలనీలో వున్న అచలగురు ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంలోని శివ లింగం ప్రతిష్ఠాపన చేసేందుకు కర్ణాటకలోని శ్రీవారిపట్నంలో తయారు చేయించిన 6 అడుగల శివలింగాన్ని ఆదివారం హిందూపురంకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగంతో పాటు నంది, గణేష్ విగ్రహాలు కూడా వున్నాయి. ఈ కార్యక్రమంలో సడియప్పన్, తులసి, సత్యనారాయణ, విటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య-శిబిరం

**హిందూపురం టౌన్, జూలై 23 ప్రభాతవార్త**
హిందూపురం రూరల్ కిరికెక పంచాయతీ మిట్టమీదపల్లిలో ఆదివారం రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహారెడ్డి ప్రజలకు గుండె జబ్బులు, బిపి, షుగర్, థైరాయిడ్, తదితర రోగాలను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందచేశారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నరసింహారెడ్డి

## వైభవంగా గజగౌరి వ్రతం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



పూజలు నిర్వహిస్తున్న మహిళలు

**హిందూపురం టౌన్, జూలై 23 ప్రభాతవార్త**
ఆర్యవైశ్య సంఘం కుసుమపుత్రి మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వాసవిధర్మశాలలో అధికశ్రావణం పురస్కరించుకుని గజగౌరి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పెద్దఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## మోటర్‌సైకిల్ అదుపుతప్పి ఎఎస్ఐకి గాయాలు

**హిందూపురం టౌన్, జూలై 23 ప్రభాతవార్త**
హిందూపురం రూరల్ నందమూరినగర్ వద్ద మోటర్‌సైకిల్ అదుపుతప్పి కిందపడిన సంఘటనలో ఎఎస్ఐ ఆదినారాయణ తీవ్రగాయాలయ్యాయి. కదిరి పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ ఆదినారాయణ విధులు ముగించుకుని హిందూపురంలోని తన నివాసానికి వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. గాయపడిన ఎఎస్ఐని ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన ఎఎస్ఐ ఆదినారాయణ

## ఆర్‌టిసి బస్టాండ్‌లో నోపార్కింగ్ బోర్డుల ఏర్పాటు

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జులై 23, ప్రభాతవార్త**
ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ప్రైవేటు వాహనాలు పార్కింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, తద్వారా ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో నో పార్కింగ్ బోర్డులో ఆర్‌టిసి అధికారులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆదివారం పుట్టపర్తి డిపో మేనేజర్ ఇనాయతుల్లా, ఆర్‌టిసి సిబ్బంది బస్ స్టేషన్ ఆవరణంలో ప్రైవేటు వాహనాలు నిలుపకుండా ఇనుప బారికెడ్లను ఏర్పాటు చేశారు.




నోపార్కింగ్ బార్ కెడ్లను ఏర్పాటు చేసిన దృశ్యం

## మణిపూర్ అల్లర్లపై మహిళలకు రక్షణ కరువైంది

- కేంద్రంలో బిజెపి వైఫల్యం

**బొమ్మనహాళ్, జూలై 23 ప్రభాతవార్త :**
మణిపూర్‌లోజరిగిన సంఘటనపై మండల మహిళలు, మహిళలకు రక్షణ కరువైందని అందుకు నిదర్శనమే మణిపూర్ ఘటన అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణిపూర్‌లో రెండు మతాల ఘర్షణ భీబత్సం సృష్టించి మహిళలపై పట్టపగలే మాణభంగాలు జరిపి నగ్నంగా ప్రధాన రహదారిపై మహిళలను నడిపించిన సంఘటనకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలుకేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని బొమ్మనహాళ్ మండల మహిళలు కోరారు. భారతదేశంలో అన్నిమతాలకు, అన్నికులాలకు కలిసిజీవించే ప్రజల లో ఇలాంటి విబేధాలు సృష్టించి మహిళలను టార్గెట్ చేసి మానభంగాలు, నగ్నంగా ఊరేగింపులుచేసే వ్యక్తులు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకో వడం లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంత మంది విద్రోహు లు చేసిన పనికి భరతమాత తల దించుకునేలా చేస్తున్నారని అలాంటి వారిని ప్రభుత్వం చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, అలాంటివి పునరావృతం కాకుండా మహిళలను ముట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని భయపడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళల పట్ల ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలు చేయడంలో విఫలమై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ సంఘాల నేతలు



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ సంఘాల నేతలు

**కుందుర్పి, జులై 23 ప్రభాతవార్త :** సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. విద్యాపరంగా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా కెజి నుంచిపిజి వరకు విద్యాసంస్థలబంద్‌కు సహకరిచాలని విద్యార్థులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గురుకులపాఠశాలలో ఏఐఎస్ఎఫ , టిఎన్ఎస్ఎఫ్, సంఘాల నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్రకమిటీసభ్యుడు హనుమంతరాయుడు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్ ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు సావన్‌లు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్, వాచ్‌మెన్, కామాటి, ట్యూటర్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పవన్, రాము, నవీన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఛన్ మంజూరు చేయాలని ..ఓ వృద్ధురాలి ఆవేదన

**కంబదూరు,జూలై 23,ప్రభాతవార్త:**
మండలంలో పి.వెంకటంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన అంకె లక్ష్మమ్మ(59) అనే అనాథ వృద్ధురాలు మతకు ఒంటరి మహిళ పించన్ మంజూరు చేయాలంటూ అధికారులను మొరపెట్టుకుంది.గత మూడు సంవత్సరాల క్రితం తమ భర్త అంకె ఓబన్న మతి స్థిమితం కోల్పోయి అదృశ్యం కావడంతో అప్పటి నుంచి జీవనాదారం,పూట గడవడం కష్టంగా మారిందని మీడియా ముందు అవేదన వ్యక్తం చేసింది.ఇంటింట పెట్టిన మేతుకులతో ఆకలి తీర్చుకుంటున్నానని తెలిపారు.ఇల్లు కూడా లేకపోవడంతో గోడ చాటున జీవించాల్సి వస్తుందని వృద్ధురాలు కన్నీరు పెట్టుకున్నారు.చాలా రోజుల నుంచి అధికారులను ఒంటరి మహిళ పించన్ మంజూరు చేయమని అడిగినప్పటికి భర్త మరణ దృవీకరణ పత్రాలను తీసుకురావాలంటూ నిర్లక్ష ంగా వ్యవహరిస్తూ మస్యను పట్టించుకోవడం లేదని చెప్పుకోచ్చారు.ఇప్పటికైనా సంబవదిత అధికారులు స్పందించి ఫించన్ మంజూరు చేయాలని వృద్ధురాలు కోరుతుంది.



వృద్ధురాలు

## ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలి



సమావేశానికి హాజరైన ఆర్‌ఎంపిలు

**లేపాక్షి, జూలై 23 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం డాక్టర్ వెంకటచిరంజీవి మండలంలోని ఆర్‌ఎంపితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపిలు కేవలం ప్రథమ చికిత్సలు, మందులు ఇచ్చేంతవరకు పరిమితం కావాలన్నారు. సెలైన్ బాటిల్ ఎక్కించడం, ఇంజక్షన్లు వేయడం వంటివి చేయరాదన్నారు. కొందరు నకిలీ ఆర్‌ఎంపిలు వున్నట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే వారి సర్టిఫికెట్లను పరిశీలించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కొన్ని చోట్ల ఇంజక్షన్లు వికటించి మృత్యువాత పడుతున్నారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పలువురు ఆర్‌ఎంపిలు, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి యోజనకు మహిళల నుంచి మంచి స్పందన

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర



మహిళలకు రూ.2 వేలు అందజేసే గృహలక్ష్మి యోజనను ప్రారంభిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, జూలై23, ప్రభాతవార్త ;**
రాష్ట్రంలోని నిరుపేదలు, వెనకబడినవర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక చేయూతనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వపు ఐదు గ్యారెంటీ యోజనల్లో ఒకటైన గృహలక్ష్మి యోజన దోహదపడుతుందని, ఇప్పటికే మహిళల నుంచి మంచి స్పందన లభించిందని రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తెలిపారు. జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో గృహలక్ష్మి యోజనకు సంబంధించి ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఐదు గ్యారెంటీ యోజనల్లో ఇప్పటికే మూడు యోజనలు జారీలోకి తీసుకొచ్చినట్లు, ఈ యోజనల కింద పేర్లు నమోదు చేసుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మరొక ప్రముఖ యోజన అయిన గృహలక్ష్మి యోజన రాష్ట్రంలోని కుటుంబ యజమానిగా ఉన్న మహిళలకు ప్రతినెలా రూ.2 వేలు వారి ఖాతాలకు జమచేసే ప్రక్రియ ప్రారంభమయ్యిందని, ఇప్పటికే ఈ యోజనకు లక్షలాది మంది ప్రజలు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. గృహలక్ష్మి యోజన ప్రభుత్వపు మహత్తరమైన యోజన అని, బీపీఎల్, ఏపీఎల్, అంత్యోదయ కార్డుల్లో నమోదు చేసిన మాదిరిగానే కుటుంబంలో మహిళా పెద్దగా ఉన్న వారికి ప్రతినెలా రూ.2 వేలు డీబీటీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమయ్యింది, సదరు యోజన సౌలభ్యాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలో మొత్తం ఐదు తాలూకాల్లో మొత్తం 3,45,125 లబ్ధిదారులుగా ఉన్నారని, వీరంతా బీపీఎల్, ఏపీఎల్ రేషన్‌కార్డులతో పాటు అంత్యోదయ కార్డుల్ని పొందారని తెలిపిన మంత్రి, బళ్లారి తాలూకాలో 1,57,433, సండూరు 56,852, సిరుగుప్ప 69,350, కురుగోడు 28,495, కంప్లీ 32,995 ప్రకారం బీపీఎల్ కార్డులు కలిగిన వారు ఉన్నారని, అలాగే ఐదు తాలూకాల్లో అంత్యోదయ కార్డులు 26,054 మందితో పాటు ఏపీఎల్ కార్డులు పొందిన వారు 44,786, బీపీఎల్ కార్డులు 2,74,285 మంది ఉన్నట్లు వివరించారు. జిల్లాలో గృహలక్ష్మి యోజన కింద పేర్లు నమోదు చేసుకునే వారు తమ రేషన్‌కార్డు నంబర్‌తో పాటు మహిళల ఆధార్‌కార్డులతో పాటు వారి భర్తల ఆధార్‌కార్డుల నంబర్, వారి బ్యాంకుల ఖాతాలకు కేవైసీ లింకు చేసి ఉండాలని చెప్పారు. జిల్లాలో 151 గ్రామ-1 కేంద్రాలు, వంద బాపూజీ సేవా కేంద్రాలు, పది కర్ణాటక-1 సేవా కేంద్రాలు, బళ్లారి మహానగరపాలికె, జిల్లాలోని నగరసభ, పట్టణ పంచాయతీ, మున్సిపాలిటీ కార్యాలయాల వార్డులతో పాటు మొత్తం 75 కేంద్రాల్లో లబ్ధిదారులు సేవాసింధు పోర్టల్‌లో ఉచితంగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. ఇప్పటికే జిల్లాలో మొత్తం 3.45 లక్షల మంది లబ్ధిదారులు యోజన కింద దరఖాస్తులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంలో మేయర్ డి.త్రివేణి, ఉపమేయర్ జానకి, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.హెచ్.విజయ్‌కుమార్, సీడీపీఓ నాగరాజు పాల్గొన్నారు.